## నేడు పాల్వంచకు జెన్‌కో సీఎండీ రిజ్వీ

పాల్వంచ, మే 22: టీఎస్ జెన్‌కో సీఎండీ రిజ్వీ గురువారం పాల్వంచకు రానున్నారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు కేటీపీఎస్ ఓఅండ్ఎం గెస్ట్ హౌస్‌కు అధికారులతో సమీక్షించనున్నారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. శుక్రవారం ఉదయం మణుగూరులోని భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను సందర్శిస్తారు. ప్లాంట్‌లోని నాలుగు యూనిట్లలో ఉత్పత్తి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. రాత్రికి మణుగూరు నుంచి నేరుగా హైదరాబాద్‌కు వెళ్తారు.

## 'పరికరాల పనితీరును పరీక్షించుకోవాలి'

ఇల్లెందు రూరల్, మే 22: పరికరాల పనితీరును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని ప్రభుత్వ ప్రధాన ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం ఏరియాలోని సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆయన ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షిక తనిఖీలో భాగంగా 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను తనిఖీ చేశామన్నారు. అనంతరం జీఎం ఆనంద్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావును శాలువాతో సత్కరించారు. కిశోర్‌కుమార్, నరసింహారాజు, విజయ్‌శేఖర్ బాబు, జీవీ మోహన్‌రావు, సోలార్ ఇంజినీర్ వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

కరకగూడెం, మే 22: మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇర్పా రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన 1991–92లో తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం దశదిన కర్మకు హాజరై, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.25 వేలు అందజేశారు.

## 'సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి'

అన్నపురెడ్డిపల్లి, మే 22: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ప్రియాంక అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలలో ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

## మద్యం అక్రమ రవాణా కేసులో ఆరు నెలల జైలు

కొత్తగూడెం టౌన్, మే 22: మద్యం అక్రమ రవాణా కేసులో ఓ వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బత్తుల రామారావు బుధవారం తీర్పునిచ్చారు. అప్పటి ఎక్సైజ్ ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాలు... 2019 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దమ్మపేట సెంటర్‌లో 2019 ఏప్రిల్ 9న వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. హోండా యాక్టివా స్కూటర్‌పై వస్తున్న వ్యక్తిని (కొత్తగూడెం కూలీ లైన్‌కు చెందిన కుసుమ శ్రావణ్) ఆపి పరిశీలించారు. ఆయన వద్ద మొత్తం 147 క్వార్టర్ మద్యం బాటిళ్లు దొరికాయి. వాటిని స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేశారు. కోర్టులో చార్జిసీట్ దాఖలు చేశారు. ముగ్గురు సాక్షులను న్యాయమూర్తి విచారించారు. నేరం రుజువైనట్లుగా పేర్కొంటూ, కుసుమ శ్రావణ్‌కుమార్‌కు ఆరు నెలల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను ఏపీపీ లావణ్య నిర్వహించారు.

## విద్యుత్ షాక్‌తో మూడు పశువులు మృతి

టేకులపల్లి, మే 22: విద్యుత్ షాక్‌తో మూడు పశువులు మృతిచెందిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని బిల్లుతండాకు చెందిన భూక్యా బీమా, ఆంగోత్ సోమ, సురేశ్‌కు చెందిన ఆవులను మేతకు బుధవారం వదిలారు. గ్రామ సమీపాన ఉన్న పొలం వద్ద విద్యుత్ తేగి పడి ఉండడంతో ఆవులు తీగకు తగిలి షాక్‌తో మృతిచెందాయి. విద్యుత్ అధికారులు, పశువైద్యాధికారి ఆధ్వర్యంలో ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

## 'సమస్యలు లేని పాఠశాలలుగా తీర్చిదిద్దాలి'

ఆళ్ళపల్లి, మే 22: పాఠశాలలు పునఃప్రారంభం నాటికి సమస్యలు లేని పాఠశాలలుగా తీర్చిద్దిద్దాలని ఎంపీడీవో రమాదేవి అన్నారు. బుధవారంఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదర్శ పాఠశాలలు, ట్రైబల్ పాఠశాలల్లో నిర్మాణాలు జరుగుతున్న పనులను వేగవంతం చేసేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వివిధ పాఠశాలల టీచర్లు పాల్గొన్నారు.

## గొత్తికోయ గ్రామాల్లో జిల్లా వైద్యాధికారి పర్యటన

మణుగూరు టౌన్, మే 22: మారుమూల గ్రామాల్లోని రేగులగండి గొత్తికోయల గ్రామాన్ని జిల్లా వైద్యాధికారి శిరీష బుధవారం సందర్శించారు. గ్రామంలో జ్వరాలు, ఇమ్యూనైజేషన్ గురించి వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మణుగూరు ఏరియా ఆస్పత్రిలో జ్వరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సి సెక్షన్ 50 శాతం నుంచి 30 శాతం తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ స్పందన, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, పీహెచ్‌సీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ

గుండాల, మే 22: మండల కేంద్రంలో వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గత నెలలో జరిగిన వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకొని డాక్టర్లు సిఫారసు చేసిన వారికి కళ్లజోళ్లను ఉచితంగా బుధవారం అందజేశారు. వాసవీ క్లబ్ గ్రీన్ ఫీల్డ్ అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు వీటిని పంపిణీ చేశారు. క్లబ్ బాధ్యులు నర్సింహారావు, ప్రభాకర్, ప్రణీత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **భద్రాచలం బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తోట్ల సంపత్** S/o **తోట్ల సత్యం,** **వయస్సు** : 26సం||లు,**నివాసం** : ఇ,.నెం.1-29, టేకులచెరుదు గ్రామం, బూర్గంపహాడ్ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** జిల్లా రిజిస్ట్రారు, ఖమ్మం, బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, బూర్గంపహాడ్ శివారు, టేకులచెరువు, ఇంటి నెంబరు : 1-29, పార్టు -1, ప్లాటు ఏరియా ఖాళీ స్థలము : 230-902 చ||గ||, పార్టు -2 ప్లాటు ఏరియా ఖాళీ స్థల విస్తీర్ణము : 236-40చ||గ|| మొత్తం ఖాళీ స్థల విస్తీర్ణము : 467.302 చ||గ||,**డాక్యుమెంట్ నెం.: 86/2024,** అందులో నిర్మించిన ఏసిసి రేకులు 60.20 చ|అ|| గల ఇంటికి L & B 24.00 చ||అ|| గల స్థిరాస్తికి హద్దులు : **పార్ట్-1, తూర్పు** : తోడేటి లింగయ్య ఖాళీ స్థలము, **పడమర**: పాండవుల అచ్చయ్య మైసమ్మగుడి, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము** : తొట్ల నాగేశ్వరరావు గారి ఖాళీ స్థలం., **పార్ట్-2, తూర్పు** : తొట్ల నాగేశ్వరరావు గారి ఇల్లు, **పడమర**: తొట్ల నాగేశ్వరరావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : తోడేటి లింగయ్య గారి ఇల్లు, **దక్షిణము** : పంచాయితీ రోడ్డు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

## అంబులెన్స్‌లో ప్రసవం

లక్ష్మీదేవిపల్లి, మే 22: అంబులెన్స్‌లో పండంటి బిడ్డకు ఓ గర్భిణి జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. మండలంలోని కారుకొండ రామవరం గ్రామస్తురాలు బానోత్ వాణికి బుధవారం పురిటి నొప్పులు వచ్చాయి. భర్త రమేష్ ఇచ్చిన సమాచారంతో 108 అంబులెన్స్‌తో ఈఎంటీ కైక, పైలెట్ హరిశంకర్ వెళ్లారు. ఆమెకు ప్రథమ చికిత్స చేస్తూనే ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో వారిద్దరూ అంబులెన్స్ లోనే కాన్పు చేశారు. పండంటి పాపకు వాణి జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి సిబ్బంది తరలించారు.

## పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు

ఇల్లెందు రూరల్, మే 22: పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎంఈవో పిల్లి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏకరూప దుస్తుల క్లాత్ బండిల్స్ వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా 99 పాఠశాలల్లో 3797 మంది విద్యార్థులకు ముందుగా ఒక జత ఏకరూప దుస్తులు ఇస్తామన్నారు. దుస్తులు కుట్టించడం కోసం ఎంపీడీవో ధన్ సింగ్, ఏపీఎం దుర్గారావు, నోడల్ అధికారి టీవీఆర్ఎన్ స్వామి, కోఆర్డినేటర్ సురేష్ ఆధ్వర్యంలో కమిటీని వేశామన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds
WANTED
jobs Apply Now!
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-AII

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




చంద్రుగొండ: బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా, మణుగూరు టౌన్, భద్రాచలం: బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గ్రాడ్యుయేట్లను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రాకేశ్‌రెడ్డిని గెలిపించుకుందాం..

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేద్దాం
- భద్రాద్రి జిల్లాలో విస్తృత ప్రచారంలో పార్టీ నేతలు

అన్నపురెడ్డిపల్లి/ అశ్వారావుపేట/ మణుగూరు టౌన్/ భద్రాచలం, మే 22: ఉమ్మడి ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని కోరారు. పార్టీ అభ్యర్థి విజయం కోసం మండలంలో బుధవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటుతో దీవించాలని బీఆర్ఎస్ నాయకులు బోయినపల్లి సుధాకర్‌రావు, మామిళ్లపల్లి లక్ష్మణరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, గోపీనాథ్, పుల్లారావు, రాంబాబు పాల్గొన్నారు. అశ్వారావుపేటలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు, మణుగూరులో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, ఎడెల్లి వెంకటయ్య, మడి వీరన్నబాబు, ఉప్పుతల రామారావు తదితరులు పాల్గొన్నారు. భద్రాచలంలో మానె రామకృష్ణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్‌కుమార్, కోటగిరి ప్రబోధ్‌కుమార్, రేపాక పూర్ణ, ఉడతా రమేశ్, పడిశిరి శ్రీనివాస్, కాపుల సూరిబాబు, అయినాల రామకృష్ణ, కావూరి సీతామాలక్ష్మి, పట్టాభి, నరసింహులు, రమాదేవి పాల్గొన్నారు.


పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలంలో గ్రాడ్యుయేట్లను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా: మెచ్చా

చంద్రుగొండ, మే 22: మండలంలోని మహ్మద్‌నగర్‌లో అగ్నిబాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలంటూ తహసీల్దార్ సంధ్యారాణితో ఫోన్లో మాట్లాడారు. అనంతరం కోటాచారి మాతృమూర్తి ఇటీవల చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సాబీర్‌హుస్సేన్ (65) కుటుంబాన్ని, రావికంపాడులో రింగిశెట్టి వీరభద్రం(51) కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు దార వెంకటేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, నల్లమోతు వెంకటనారాయణ, భూపతి రమేష్, మేడా మోహన్‌రావు, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వరరావు, సత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


బాధితులను పరామర్శించి తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న మెచ్చా

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం: పీవో

భద్రాచలం, మే 22: మారుమూల గిరిజన గ్రామాల్లోని కుటుంబాలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి వ్యాధులు దరిచేరవని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ఐటీడీఏ పీవో ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ.. గిరిజన కుటుంబాలు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే మంచి నీటి పైపులకు ఎటువంటి లీకులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ, పట్టణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్యాంకులపై మూతలు పెట్టే విధంగా చూడాలన్నారు. వర్షాకాలం వర్షపు నీరు మంచినీటిలో కలిసి జంతు కళేబరాలు, చెత్తా చెదారం కలవడం ద్వారా మంచినీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుందని, అలా జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే తప్పనిసరిగా దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇచ్చే సలహాలు పాటించాలన్నారు.


మాట్లాడుతున్న పీవో ప్రతీక్ జైన్

## 'మెళకువలు నేర్చుకుని క్రీడల్లో విజయాలు సాధించాలి'

పాల్వంచ రూరల్, మే 22: సమ్మర్ కోచింగ్ క్యాంపులో శిక్షణ పొందే క్రీడాకారులు మెళకువలు నేర్చుకుని విజయాలు సాధించాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ అన్నారు. మండలంలోని కిన్నెరసాని క్రీడాపాఠశాలలో వారం రోజులుగా జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని బుధవారం సందర్శించారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్, షూ అందించారు. వివిధచోట్ల జరిగిన పోటీల్లో ఆరు జిల్లాల నుంచి ప్రతిభ చూపిన 120 మంది విద్యార్థినీ విద్యార్థులను సమ్మర్ కోచింగ్ క్యాంపుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. చదువుతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. షూస్, డ్రెస్సులు అందించారు. కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాల్‌రావు, అధ్యాపకుడు కొమరం వెంకటనారాయణ, హెచ్ఎం చందు, కోచ్‌లు వెంకటేశ్వర్లు, రామారావు, రాంబాబు, నివాస్, జి.ప్రసాద్, నాగేశ్వరావు, రవి, మారెప్ప, దివ్య, బాపనమ్మ, నాగమణి పాల్గొన్నారు.


విద్యార్థినులకు షూ, డ్రెస్ అందజేస్తున్న ఐటీడీఏ డీడీ మణెమ్మ

## మావోయిస్టుల సమాచారం తెలిస్తే చెప్పండి: ఎస్పీ రోహిత్

కొత్తగూడెం క్రైం, మే 22: తునికాకు కార్మికులైన ఆదివాసీలకు ఎలాంటి ఇబ్బందీ కలిగించకూడదని కాంట్రాక్టర్లను ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు కోరారు. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాలకు చెందిన తునికాకు కాంట్రాక్టర్లతో ఆయన బుధవారం తన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశమయ్యారు. మావోయిస్టు పార్టీతో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. మావోయిస్టు పార్టీ ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణపై ఆధారపడిన ఆదివాసీలకు ఎలాంటి ఇబ్బందీ రాకుండా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణకు వెళ్లే కాంట్రాక్టర్లు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ శాఖకు తెలపాలని కోరారు. పరోక్షంగాగానీ, ప్రత్యక్షంగాగానీ మావోయిస్టు పార్టీకి సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## గరుడ పటానికి ధ్వజారోహణం

భద్రాచలం, మే 22: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యోగానంద లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో స్వామివారి తిరు నక్షత్రం సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. ఆ తరువాత చిత్రించిన గరుడ పటాన్ని ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీతారామచంద్రస్వామివారి దేవస్థానం ప్రధానార్చకులు అమరవాది విజయరాఘవన్, సౌమిత్రి శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.


ధ్వజారోహణం చేస్తున్న అర్చక స్వాములు

## వైభవంగా రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, మే 22: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో బుధవారం సీతారాములకు నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారి సుప్రభాత పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, నిత్య పూజలు భక్తి, ప్రపత్తులతో నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి సంప్రదాయబద్ధంగా నిత్య కల్యాణం నిర్వహించి, కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు.


నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇల్లెందు రూరల్, మే 22: నేడు మండల, పట్టణ వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాము బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వాసుపత్రి వద్ద ఉన్న 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్నందున మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామన్నారు. ఎస్‌బీఐ సుదిమళ్ల బ్రాంచి నుంచి ఏపీఆర్ స్కూల్, ఫైర్‌స్టేషన్ ఏరియా, జగదాంబ సెంటర్, ఆర్అండ్ఆర్ కాలనీ, వెంగళరావు కాలనీ, లలితా కళామందిర్ ఏరియాల్లో సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## 'నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి'

భద్రాచలం, మే 22 : పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఎంతోమంది నిరుద్యోగ యువత ఇంజినీరింగ్, వెల్డింగ్ పనులు నేర్చుకొని ఖాళీగా ఉంటున్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని భద్రాద్రి రెవెన్యూ డివిజన్ ప్రజా పరిరక్షణ హక్కుల సమితి నాయకులు లక్ష్మణ్‌రెడ్డి, రాము కోరారు. బుధవారం జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎంతో మంది నిపుణులు పరిశ్రమలను ఏర్పాటు చేసుకోలేక పోతున్నారని వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఋణాలను మంజూరు చేస్తే యూనిట్లు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతారని చెప్పారు. అన్నవరం రెడ్డి, నరేశ్‌రెడ్డి, చిన్నా, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 15 కేజీల గంజాయి పట్టివేత

సారపాక, మే 22: గంజాయిని, దానిని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాలు.. ఈ నెల 21వ తేదీ రాత్రి బూర్గంపాడు ఎస్సై, తన సిబ్బందితో కలిసి సారపాక వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. బైక్‌పై భద్రాచలం వైపు నుంచి అతి వేగంతో వస్తున్న బైక్‌ను సారపాకలోని పల్లె ప్రకృతి వనం వద్ద ఆపి తనిఖీ చేశారు. ఆ వ్యక్తి వద్దనున్న బ్యాగుల్లో 15.15 కేజీల గంజాయి దొరికింది. దీని విలువ రూ.3,78,750 ఉంటుంది. అతడు తన వివరాలు చెప్పాడు. ఇతడి పేరు తునికి లక్ష్మయ్య. చింతూరు మండలం అల్లిగూడెం గ్రామస్తుడు. అతడి నుంచి పల్సర్ బైక్(టీఎస్ 28 జే 9173), మొబైల్ ఫోన్ సీజ్ చేశారు. ఇతడితోపాటు ఈ గంజాయితో సంబంధమున్న మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. లక్ష్మణ్‌ను కోర్టుకు హాజరుపరిచారు.

### దమ్మపేటలో రెండు కేజీలు..

దమ్మపేట, మే 22: మోటర్ సైకిల్‌పై గంజాయి తరలిస్తున్న వ్యక్తిని దమ్మపేట పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఐ సాయికిశోర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చిల్లగుంపునకు చెందిన కొయ్యల సత్తిబాబు తన మోటర్ సైకిల్‌పై పట్వారిగూడెం వైపుకు సుమారు రెండు కేజీల గంజాయిని తరలిస్తున్నాడు. గోపాలపురం గ్రామ శివారులో ఎస్ఐ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా సత్తిబాబు గంజాయితో పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళపై దాడి - ముగ్గురిపై కేసు

పాల్వంచ రూరల్, మే 22: మహిళపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. వేర్వేరు ప్రాంతాలకు చెందిన మంగమ్మ, బిందు, హరి కలిసి తమ బంధువుల యువతి వివాహం విషయమై మండలంలోని పాత సూరారంలోని ఓ ఇంటిలో బుధవారం చర్చించుకుంటున్నారు. అదే గ్రామానికి చెందిన శిరీష.. వీరి మధ్యలో జోక్యం చేసుకుంది. ఈ క్రమంలో ఘర్షణ జరిగింది. శిరీషపై ఆ ముగ్గురూ దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదుతో మంగమ్మ, బిందు, హరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## 'కొత్త జిల్లాలను రద్దు చేయొద్దు'

కొత్తగూడెం అర్బన్, మే 22: కొత్త జిల్లాల రద్దు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. కొత్త జిల్లాలను రద్దు చేస్తే ఆందోళనకు దిగుతామన్నారు. నాయకులు సాయి, వంగా రవిశంకర్, సందెల సందీప్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## కాల్వలోకి దూసుకుపోయిన బొలేరో

చర్ల, మే 22: మృతదేహాన్ని తరలిస్తున్న బొలేరో వాహనం అదుపుతప్పి తాలిపేరు కాల్వలోకి దూసుకెళ్లిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా దబ్బతోటకు చెందిన ఆదివాసీ ఇటీవల చర్లమండలం బూరుగుపాడు గ్రామానికి చుట్టపుచూపుగా వచ్చి అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహాన్ని బొలేరో వాహనంలో అతని స్వగ్రామం దబ్బతోటకు తరలిస్తుండగా అదుపుతప్పి దానవాయిపేట సమీపంలోని తాలిపేరు ప్రాజెక్టు ఎడమకాల్వలో పడింది. వాహనంలో ఉన్న మరో ఏడుగురు చత్తీస్‌గడ్‌కు చెందిన వారు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడినవారిని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా అసుపత్రికి తరలించారు.

## సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు

జూలూరుపాడు, మే 22: స్థానిక సహకార సంఘం కార్యాలయంలో సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని సీఈవో రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30కేజీల జీలుగుల బ్యాగు ధర రూ.2790 ఉందని, సబ్సిడీతో రూ.1,116 కు వస్తుందని పేర్కొన్నారు. 40కేజీల జనుముల బ్యాగు ధర రూ.3620 ఉందని, సబ్సిడీతో రూ.1448కు వస్తుందని తెలిపారు . ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్‌లతో వ్యవసాయ శాఖ అధికారుల నుంచి కూపన్ తీసుకుని, సహకార సంఘం కార్యాలయంలో విత్తనాలు తీసుకోవచ్చని వివరించారు.

## మనోవర్తి చెల్లించనందుకు జైలు శిక్ష

కొత్తగూడెం టౌన్, మే 22: మనోవర్తి చెల్లించనందుకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ బుధవారం తీర్పు చెప్పారు. పాల్వంచకు చెందిన దంపతులు పానుగంటి వినయ్–మనీషా కోర్టు ద్వారా విడిపోయారు. మనీషాకు వినయ్ మనోవర్తి ఇవ్వాలని కోర్టు తీర్పునిచ్చింది. 2023 జూన్ 13 నుంచి ఆమెకు అతడు మనోవర్తి చెల్లించలేదు. దీంతో ఆమె కోర్టును ఆశ్రయించింది. వాయిదాలకు వినయ్ హాజరు కాలేదు. న్యాయవాది ఉప్పుశెట్టి సునీల్‌కుమార్‌ను కమిషనర్‌గా కోర్టు నియమించింది. వినయ్‌ను కోర్టు కమిషనర్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన అనంతరం, పానుగంటి వినయ్‌కు నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. మనీషా తరపున న్యాయవాదులు యాసా యుగంధర్, మౌనిక వాదించారు.

## 'మద్యం తాగి వాహనాలు నడపొద్దు'

ఆళ్లపల్లి, మే 22: మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు అన్నారు. ఇటీవల మండలంలో మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.